# క్రాంతి సమాచార్ తెలుగు దిన పత్రిక

ప్రతి క్షణం ప్రజల పక్షం

KRANTHI SAMACHAR NETWORK EPAPER Owned and designed by KSN PRINTS under group of KSN MEDIA PRIVATE LIMITED

Fri, 09 Oct 2026 | Pages 04 | www.ksnnews.in

KSN NEWS DAILY E PAPER



**BREAKING**

ఏపీ మరియు తెలంగాణలోని అన్ని జిల్లాలు, నియోజకవర్గాలలో పనిచేయుటకు ..కేంద్ర మరియు రాష్ట్ర గుర్తింపు పొందిన పత్రిక సంస్థ KSN MEDIA గ్రూప్ డివిజన్ వందు ప్రింట్ మీడియా మరియు ఎలక్ట్రానిక్ మీడియా రంగాలలో పనిచేయుటకు జిల్లా స్టాపర్లు ,నియోజకవర్గం విలేకరులు మండల రిపోర్టర్లు కావలెను

CONTACT..9494207190

gmail :ksnnews9@gmail.com




ప్రధానమంత్రి నరేంద్ర మోదీ

## మోదీ నాయకత్వం, పాలనా విధానాలపై మాజీ ప్రధాన కార్యదర్శి నృపేంద్ర మిశ్రా వ్యాసం - ప్రధాని షేర్

క్రాంతి సమాచార్ తెలుగు దిన పత్రిక : అక్టోబర్ 9 డిల్లీ, ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వాన్ని, పాలనా విధానాలను వివరిస్తూ తన మాజీ ముఖ్య కార్యదర్శి నృపేంద్ర మిశ్రా రాసిన వ్యాసాన్ని ప్రధాని మోదీ ప్రజలతో పంచుకున్నారు.ఈ వ్యాసంలో మోదీ నాయకత్వాన్ని ఆయన పనిచేసే విధానం ద్వారా అర్థం చేసుకోవచ్చని నృపేంద్ర మిశ్రా పేర్కొన్నారు. ముందస్తు సన్నద్ధత, నిర్ణయాత్మక చర్యలు, సమస్యలకు పరిష్కారాలు కనుగొనడంపై మోదీకి ప్రత్యేక దృష్టి ఉంటుందని, ఈ విధానం పాలన, ఫలితాలపై ప్రభావం చూపిందని వివరించారు.ఈ విషయాన్ని ప్రధానమంత్రి కార్యాలయం 'X' వేదికగా తెలిపింది.



## అమరావతి: వ్యక్తులు కాదు.. వ్యవస్థ ముఖ్యం

### - ఐ-టీడీపీపై లోకేష్ దిశానిర్దేశం

క్రాంతి సమాచార్ తెలుగు దిన పత్రిక , అక్టోబర్ 9అమరావతి: ఐ-టీడీపీపై జరిగిన సమీక్షా సమావేశంలో టీడీపీ జాతీయ కార్యనిర్వాహక అధ్యక్షులు నారా లోకేష్ కీలక దిశానిర్దేశం చేశారు. వ్యక్తులు కాదు వ్యవస్థే ముఖ్యమని ఆయన స్పష్టం చేశారు.ఐ-టీడీపీని మరింత బలోపేతం చేయాలని, కమిటీ నియామకాలను త్వరగా పూర్తి చేయాలని లోకేష్ ఆదేశించారు. ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని సూచించారు.

## ఆధ్యాత్మికత & కాశీ వైభవం

"యుగాలు మారినా నశించని సంస్కృతి వారణాసి... కాల ప్రవాహంలో చెదరని ఆధ్యాత్మిక దివ్యధామం ఈ కాశీ విశ్వనాథ క్షేత్రం!"





మంత్రి సీఆర్ పాటిల్ తో సీఎం చంద్రబాబు

## కేంద్ర జల్ శక్తి మంత్రి సీఆర్ పాటిల్ తో సీఎం చంద్రబాబు భేటీ - పోలవరం, జల్ జీవన్ మిషన్ పై కీలక చర్చ

క్రాంతి సమాచార్ తెలుగు దిన పత్రిక : అక్టోబర్ 9 డిల్లీ,

ఢిల్లీ, అక్టోబర్ 8: పోలవరం ప్రాజెక్టు పనుల ప్రగతిని, ఇటీవల రూ.30 వేల కోట్లతో చేపట్టిన జల్ జీవన్ మిషన్-అమరజీవి జలధార పనుల వివరాలను కేంద్ర జల్ శక్తి మంత్రి సీఆర్ పాటిల్ కు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వివరించారు. ఈ రెండు ప్రాజెక్టులకు నిధులను ఎప్పటికప్పుడు విడుదల చేయాలని కోరారు.రెండు రోజుల ఢిల్లీ పర్యటనలో భాగంగా సీఎం చంద్రబాబు సీఆర్ పాటిల్ తో భేటీ అయ్యారు. వచ్చే గోదావరి పుష్కరాల నాటికి పోలవరం నిర్మాణం పూర్తి చేసి జాతికి అంకితం చేసేలా పనులు వేగంగా జరుగుతున్నాయని వివరించారు.ఈ సందర్భంగా ఒడిశా, ఛత్తీస్‌గఢ్ రాష్ట్రాలతో సుదీర్ఘంగా పెండింగులో ఉన్న పలు అంశాలను పరిష్కరించాలని సీఎం కోరారు. ఆ రెండు రాష్ట్రాల్లో పోలవరం నిర్మాణంలో భాగంగా చేపట్టాల్సిన ప్రొటెక్టివ్ ఎంబాంక్‌మెంట్స్ పనులకు సంబంధించిన ప్రజాభిప్రాయ సేకరణ పెండింగ్‌లో ఉందనే కారణంతో అటవీ, పర్యావరణ మంత్రిత్వ శాఖ జారీ చేసిన స్టాప్ వర్క్ ఆర్డర్ ప్రస్తుతం అబెయన్సులో ఉన్నప్పటికీ దాన్ని శాశ్వతంగా ఉపసంహరించాలని విజ్ఞప్తి చేశారు.ఒడిషా, ఛత్తీస్‌గఢ్ రాష్ట్రాలు ప్రజాభిప్రాయ సేకరణ ప్రక్రియను వేగంగా పూర్తి చేసేలా ఆ రాష్ట్ర ప్రభుత్వాలతో మాట్లాడి ఒప్పించాలని కోరారు. ఈ మేరకు కేంద్ర జల మంత్రిత్వ శాఖ అధ్యక్షతన ఆంధ్రప్రదేశ్, ఒడిశా, ఛత్తీస్‌గఢ్ ముఖ్యమంత్రుల సమావేశాన్ని ఏర్పాటు చేయాలని సూచించారు.పోలవరం ప్రాజెక్టు వద్ద 41.15 మీటర్ల కాంటూరు వరకు నీటిని నిలిపేందుకు అవసరమైన పునరావాసం, ఆర్ అండ్ ఆర్ పనులను త్వరితగతిన చేపడుతున్నట్టు కేంద్ర మంత్రికి తెలిపారు. ప్రాజెక్టు నిర్మాణానికి ఎంత ప్రాధాన్యతనిస్తున్నామో నిర్వాసితుల సమస్యల పరిష్కారానికి, పునరావాస పనులకూ అంతే ప్రాధాన్యమిస్తున్నామని ముఖ్యమంత్రి చెప్పారు.పోలవరానికి ఎలాంటి నిధుల కొరత రాకుండా చూడాలని సీఎం చంద్రబాబు కేంద్ర మంత్రిని కోరారు. అలాగే పోలవరం వద్ద 45.72 కాంటూరు వరకు నీటిని నిలిపేందుకు తీసుకోవాల్సిన చర్యలపైనా చర్చించారు. గోదావరి నది నుంచి వేల టీఎంసీల వరద జలాలు సముద్రంలో వృధాగా కలిసిపోతున్నాయని ఆ నీటిని సద్వినియోగం చేసుకునేలా పట్టిసీమ ద్వారా నీటిని తరలిస్తున్న విషయాన్ని వివరించారు.పోలవరం ప్రాజెక్టును పర్యాటక, ఆధ్యాత్మిక కేంద్రంగా తీర్చిదిద్దేందుకు చర్యలు తీసుకుంటున్నట్టు తెలిపారు. ఇటీవలే ప్రొద్దుటూరులో జల్ జీవన్ మిషన్-అమరజీవి జలధార పనులను ప్రారంభించామని రాష్ట్రంలో మొత్తంగా 95 లక్షల గ్రామీణ కుటుంబాలు ఉంటే వాటిల్లో 62 లక్షల మంది ఇళ్లకు కుళాయి కనెక్షన్లు ఉన్నాయని తాజాగా 27 లక్షల గ్రామీణ కుటుంబాలకు మంచినీటి కనెక్షన్లు అందించేలా పనులకు శంకుస్థాపన చేశామని తెలిపారు.

## మంత్రులపై స్టింగ్ ఆపరేషన్.. హెచ్చరించిన ముఖ్యమంత్రి డీకే శివకుమార్

కర్ణాటక మంత్రులపై కొందరు స్టింగ్ ఆపరేషన్ చేస్తున్నట్లు ముఖ్యమంత్రి డీకే శివకుమార్ హెచ్చరించారు. మంగళవారం రాత్రి జరిగిన మంత్రివర్గ సమావేశంలో చర్చల సందర్భంగా ఈ విషయాన్ని ఆయన ప్రస్తావించారు.రానున్న విధానసభ ఎన్నికల నేపథ్యంలో బీజేపీ, జనతాదళ్ ప్రత్యేక ఏజెన్సీలను ఢిల్లీ నుంచి రప్పించి మంత్రివర్గంలోని కీలక మంత్రులపై నిఘా పెట్టాయని ఆయన ఆరోపించారు. ప్రస్తుతం ఐదుగురు మంత్రులపై నిఘా పెంచినట్లు సమాచారం అందిందని వివరించారు.ఈ మంత్రులతో వేర్వేరుగా మాట్లాడిన ముఖ్యమంత్రి జాగ్రత్త వహించాలని సూచించారు. ఇప్పటికే 40 మంది ఎమ్మెల్యేల ఆదాయ వనరులపై ఆరా తీసిన ఈడీ రానున్న రోజుల్లో మంత్రులనూ వేధించే అవకాశం ఉందని అన్నారు. ప్రస్తుతం ఆ ఏజెన్సీల వివరాలు బయటపెట్టబోనని చెప్పారు.ఈ ఆరోపణలపై కేంద్ర మంత్రి కుమారస్వామి స్పందించారు. మంత్రులను గుప్పిట్లో పెట్టుకునేందుకే ముఖ్యమంత్రి 'స్టింగ్ ఆపరేషన్' నాటకాలు ఆడుతున్నారని ధ్వజమెత్తారు. గత సిద్ధరామయ్య ప్రభుత్వంలోని మంత్రులపై ఇదే ఆపరేషన్ చేసిన డీకే శివకుమార్ ఏకంగా సీఎం పదవిని చేజిక్కించుకున్నారని విమర్శించారు.



డీకే శివకుమార్



## సుప్రీం కోర్టు తీర్పు తర్వాతే స్థానిక ఎన్నికలు - బ్యాలెట్ పేపర్ ద్వారానే నిర్వహణ:

## SEC పునేఠా

క్రాంతి సమాచార్ తెలుగు దిన పత్రిక : అక్టోబర్ 9 డిల్లీ సుప్రీం కోర్టు తీర్పు తర్వాత స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించేందుకు సిద్ధంగా ఉన్నామని రాష్ట్ర ఎన్నికల కమిషనర్ (SEC) అనిల్ చంద్ర పునేఠా తెలిపారు. ఈ ఏడాది ఫిబ్రవరి నాటికి సిద్ధమైన ఓటర్ల జాబితా ఆధారంగానే స్థానిక ఎన్నికలు ఉంటాయని ఆయన స్పష్టం చేశారు.ఎన్నికలు బ్యాలెట్ పేపర్ ద్వారానే నిర్వహిస్తామని, ఇందుకోసం ఇప్పటికే బ్యాలెట్ బాక్సులను సిద్ధం చేశామని పునేఠా వెల్లడించారు. గత రెండు నెలలుగా ఎన్నికల ఏర్పాట్లు సాగుతున్నాయని, ఎన్నికల నిర్వహణకు అధికారులంతా సిద్ధంగా ఉన్నారని ఆయన తెలిపారు

## బాలీవుడ్ నటుడు నానా పటేకర్ (75) కన్నుమూత



క్రాంతి సమాచార్ తెలుగు దిన పత్రిక : అక్టోబర్ 9 గోవాలో గుండెపోటుతో బాలీవుడ్ ప్రముఖ నటుడు నానా పటేకర్ కన్నుమూశారు. గురువారం తెల్లవారుజామున గోవాలోని దోనా పౌలాలో ఉన్న తన నివాసంలో అస్వస్థతకు గురైన ఆయనను మణిపాల్ ఆసుపత్రికి తరలించారు.వైద్యులు 45 నిమిషాల పాటు సీపీఆర్ చేసి కాపాడేందుకు ప్రయత్నించినా ఫలితం లేకపోయిందని ఆసుపత్రి చీఫ్ డాక్టర్ శేఖర్ సాల్కర్ తెలిపారు. ఉదయం 5:20 గంటలకు మృతి చెందినట్లు ప్రకటించారు. పోలీసులు అసహజ మరణం కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.1951 జనవరి 1న మహారాష్ట్రలో జన్మించిన నానా పటేకర్ అసలు పేరు విశ్వనాథ్ పటేకర్. హిందీ, మరాఠీ చిత్రాల్లో ప్రముఖ నటుడిగా గుర్తింపు పొందారు. 1978లో 'గమన్' సినిమాతో బాలీవుడ్‌లో అరంగేట్రం చేసిన ఆయన క్రాంతివీర్, నటసామ్రాట్, పరిందా, వెల్కమ్ వంటి చిత్రాలతో విశేష గుర్తింపు తెచ్చుకున్నారు. 3 జాతీయ చలనచిత్ర అవార్డులు, 4 ఫిల్మ్‌ఫేర్ అవార్డులు అందుకున్నారు. 2013లో కేంద్ర ప్రభుత్వం ఆయనకు పద్మశ్రీ పురస్కారం ప్రదానం చేసింది.ఆయన అంత్యక్రియలు పూణేలోని ఫామ్‌హౌస్‌లో పూర్తి రాష్ట్ర లాంఛనాలతో నిర్వహించనున్నట్లు మహారాష్ట్ర ప్రభుత్వం ప్రకటించింది.

## 'ఎల్ నినో' ముంచుకొస్తోంది!



### 1877 నాటి పెను ముప్పును మించే ప్రమాదం

క్రాంతి సమాచార్ తెలుగు దిన పత్రిక : అక్టోబర్ 9 కళ్యాణదుర్గం: ప్రపంచ వాతావరణ సమతుల్యతను తలకిందులు చేసే 'ఎల్‌నినో' ముప్పు మరోసారి మానవాళిని భయపెడుతోంది. పసిఫిక్ మహాసముద్ర జలాలు వేడెక్కడం వల్ల ఏర్పడే ఈ పరిణామం రాబోయే రోజుల్లో రికార్డు స్థాయి విపత్తుగా మారవచ్చని వాతావరణ శాస్త్రవేత్తలు హెచ్చరిస్తున్నారు. ఇది తీవ్రరూపం దాల్చితే 1877 నాటి చారిత్రక సంక్షోభాన్ని కూడా అధిగమించే ప్రమాదముందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.సాధారణంగా ప్రతి రెండు నుంచి ఏడేళ్లకు ఒకసారి పునరావృతమయ్యే ఎల్‌నినో ప్రభావం ఈసారి అత్యంత తీవ్రంగా ఉండబోతోందని తాజా అధ్యయనాలు స్పష్టం చేస్తున్నాయి. చరిత్రను పరిశీలిస్తే 1877లో సంభవించిన తీవ్ర ఎల్‌నినో భారత్, చైనా, బ్రెజిల్ సహా ఆఫ్రికా దేశాలను అల్లకల్లోలం చేసింది. ఆ సమయంలో ఏర్పడిన తీవ్ర కరవు, ఆహార కొరత, అంటువ్యాధుల కారణంగా ప్రపంచవ్యాప్తంగా సుమారు 5 కోట్ల మంది బలయ్యారు.పసిఫిక్ మహాసముద్ర ఉపరితల ఉష్ణోగ్రతల్లో కేవలం 1 నుంచి 2 డిగ్రీల సెల్సియస్ వ్యత్యాసం వచ్చినా ప్రపంచవ్యాప్తంగా వాతావరణ శైలి పూర్తిగా మారిపోతుంది. సముద్రంలో వేడి నీరు తూర్పు దిశగా కదలడంతో కొన్ని ప్రాంతాల్లో కుండపోత వర్షాలు, ఆకస్మిక వరదలు ముంచెత్తుతాయి. అదే సమయంలో భారత్ వంటి వ్యవసాయ ఆధారిత దేశాల్లో తీవ్ర దుర్భిక్షం, వర్షాభావ పరిస్థితులు నెలకొంటాయి.గతంతో పోలిస్తే ప్రస్తుతం ముందస్తు హెచ్చరికలు, ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం అందుబాటులో ఉన్నప్పటికీ ఆర్థిక వ్యవస్థలపై దీని ప్రభావం స్పష్టంగా కనిపిస్తోంది. నీటి మట్టాలు అడుగంటడంతో ఇప్పటికే వ్యూహాత్మక పనామా కాలువలో నౌకల రాకపోకలను తగ్గించాల్సి వచ్చింది. ఇది అంతర్జాతీయ సరకు రవాణా గొలుసులపై తీవ్ర ప్రభావం చూపుతోంది. దీనికి తోడు పెరుగుతున్న గ్లోబల్ వార్మింగ్ కూడా తోడైతే రాబోయే కాలం చరిత్రలోనే అత్యంత వేడి సంవత్సరంగా నమోదయ్యే ప్రమాదం పొంచి ఉందని నిపుణులు హెచ్చరిస్తున్నారు.ఎల్‌నినో అనేది ఒక సహజ భౌగోళిక ప్రక్రియ అయినందున దానిని నిరోధించడం అసాధ్యం. అయితే ఆహార ధాన్యాల నిల్వలు పటిష్ఠం చేసుకోవడం, తాగునీటి ఎద్దడి రాకుండా జలాశయాల నిర్వహణను సమర్థంగా చేపట్టడం, ప్రజారోగ్య రక్షణపై ప్రత్యేక దృష్టి సారించడం ద్వారా ప్రాణ, ఆస్తి నష్టాలను కనిష్ఠ స్థాయికి తగ్గించవచ్చని నిపుణులు సూచిస్తున్నారు.

## మారథాన్ రెడ్ రన్ – 2026

క్రాంతి సమాచార్ తెలుగు దిన పత్రిక : అక్టోబర్ 9 ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎయిడ్స్ నియంత్రణ సంస్థ (APSACS) ఆధ్వర్యంలో మారథాన్ రెడ్ రన్ - 2026 కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. హెచ్ఐవి, ఎయిడ్స్ పై యువతతో పాటు ప్రజల్లో అవగాహన కల్పించడమే ఈ కార్యక్రమం ప్రధాన లక్ష్యమని ప్రాజెక్ట్ డైరెక్టర్ శ్రీ B. స్మరణ రాజ్ IAS తెలియజేశారు.ముందుగా ఈ కార్యక్రమాన్ని B. స్మరణ రాజ్ IAS చేతుల మీదుగా బెలూన్స్ ఎగరవేయడంతో ప్రారంభించారు. హెచ్ఐవితో ఉన్నవారి పట్ల సమాజంలో వివక్ష చూపాల్సిన అవసరం లేదని, హెచ్ఐవి ఎలా వస్తుంది, ఎలా రాదు అనే విషయాలపై ప్రతి ఒక్కరూ అవగాహన పెంచుకోవాలని సూచించారు. ముఖ్యంగా యువతను భాగస్వామ్యం చేయడం ద్వారా వారిని హెచ్ఐవి బారిన పడకుండా కాపాడాలని ఆయన పిలుపునిచ్చారు.





ఈ రెడ్ రన్ కార్యక్రమం ప్రతి జిల్లాలోనూ నిర్వహించారు. జిల్లా స్థాయిలో గెలుపొందిన మొదటి, రెండవ, మూడవ స్థానాల్లో నిలిచిన వారిని రాష్ట్ర స్థాయి మారథాన్ కు ఎంపిక చేశారు. రాష్ట్ర స్థాయిలో గెలుపొందిన వారిని రీజినల్ స్థాయి, అనంతరం నేషనల్ స్థాయి మారథాన్ కు పంపించనున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో 28 జిల్లాల నుండి క్రీడాకారులు పాల్గొన్నారు.పురుషుల విభాగం: ప్రథమ బహుమతి M. నరేష్, జీవీడీ డిగ్రీ కాలేజ్, సాలూరు, పార్వతీపురం మన్యం జిల్లా - రూ.35,000, ద్వితీయ బహుమతి N. నిరంజన్, జీవీడీ డిగ్రీ కాలేజ్, పార్వతీపురం మన్యం జిల్లా - రూ.25,000, తృతీయ బహుమతి K. మణికంఠ, రాజమండ్రి ఆర్ట్స్ డిగ్రీ కాలేజ్, తూర్పు గోదావరి - రూ.10,000.

మహిళా విభాగం: ప్రథమ బహుమతి E. స్వాతి, చీరాల, బాపట్ల జిల్లా - రూ.35,000, ద్వితీయ బహుమతి B. స్పందన, మన్యం, గుమ్మలక్ష్మీపురం డిగ్రీ కాలేజ్ - రూ.25,000, తృతీయ బహుమతి G. గాయత్రి, విశాఖపట్నం, BVK జూనియర్ కాలేజ్ - రూ.10,000.ఈ కార్యక్రమంలో Dr. K. భాగ్యలక్ష్మి APD, Dr. T. మంజుల JD IEC, డాక్టర్ శ్రీనివాస్ వర్మ JD CST, శ్రీ సుకుమార్ JD TI, Dr. భాను నాయక్ DLTO ఎన్టీఆర్ జిల్లా, K. కోటేశ్వరరావు DSDO Sports, శ్రీ రమేష్ టూరిజం ఆఫీసర్, Dr. రాజేంద్ర ప్రసాద్, APSACS సిబ్బంది, స్పోర్ట్స్ సిబ్బంది, జిల్లాల నుండి దిశా సిబ్బంది, పార్టనర్ NGOలు మరియు TI స్టాఫ్ పాల్గొన్నారు.

## జ్ఞానేశ్ కుమార్ రాజీనామా చేయాలి

### - సీడబ్ల్యూసీ మెంబర్ రఘువీరారెడ్డి డిమాండ్

క్రాంతి సమాచార్ తెలుగు దిన పత్రిక : అక్టోబర్ 9 హిందూపురం: చీఫ్ ఎలక్షన్ కమిషనర్ జ్ఞానేశ్ కుమార్ రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ హిందూపురం పట్టణంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో భారీ ఆందోళన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సీడబ్ల్యూసీ మెంబర్ రఘువీరారెడ్డి, సీపీఐ సత్యసాయి జిల్లా కార్యదర్శి వేమయ్య యాదవ్, ఏఐసీసీ మెంబర్ కేటీ శ్రీధర్, మడకశిర మాజీ ఎమ్మెల్యే సుధాకర్ హాజరయ్యారు.ఎస్ఐఆర్ ప్రక్రియను వెంటనే ఆపివేయాలని, ఓటరు జాబితా ప్రక్రియలో జరుగుతున్న అవకతవకలపై నిరసన వ్యక్తం చేస్తూ కాంగ్రెస్ పార్టీ ర్యాలీ నిర్వహించింది. ఈ కార్యక్రమానికి సీపీఐ ప్రత్యక్షంగా పాల్గొని మద్దతు తెలిపింది. గాంధీ సర్కిల్ నుంచి అంబేద్కర్ సర్కిల్ వరకు భారీ ర్యాలీగా తరలివచ్చి నిరసన చేపట్టారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు అత్యంత కీలకమైనదని, ఓటరు జాబితా తయారీ, సవరణ ప్రక్రియలో ఎలాంటి అవకతవకలకు తావులేకుండా పారదర్శకంగా నిర్వహించాల్సిన బాధ్యత ఎన్నికల సంఘంపై ఉందన్నారు. ఓటర్ల హక్కులకు భంగం కలిగించే విధంగా వ్యవహరించడం ప్రజాస్వామ్య విలువలకు విరుద్ధమని పేర్కొన్నారు. ఓటర్ల పేర్ల తొలగింపు, చేర్పులు, సవరణల విషయంలో పూర్తి పారదర్శకత పాటించాలని డిమాండ్ చేశారు.



रियलिटी शो बिग के सेट मुंबई: रियलिटी शो बिग के सेट पर सेट पर लगी आग

ఎన్నికల ప్రక్రియపై ప్రజల్లో అనుమానాలు, ఆందోళనలు కలుగుతున్న నేపథ్యంలో ఎన్నికల సంఘం బాధ్యతాయుతంగా వ్యవహరించి వాస్తవాలను ప్రజలకు స్పష్టంగా తెలియజేయాలని కోరారు. ఎన్నికల ప్రక్రియపై విశ్వాసాన్ని కాపాడేందుకు తక్షణమే తగిన చర్యలు తీసుకోవాలని, ఓటరు జాబితా ప్రక్రియలో అవకతవకలకు బాధ్యత వహిస్తూ కేంద్ర ఎన్నికల ప్రధాన కమిషనర్ జ్ఞానేశ్ కుమార్ రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు.

ఎన్నికల వ్యవస్థపై ప్రజలకు పూర్తి నమ్మకం కలిగేలా చర్యలు తీసుకోవాలని కోరారు. ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం రాజకీయ పార్టీలు, ప్రజలు ఐక్యంగా పోరాడాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు శామీర్ భాష, హిందూపురం కాంగ్రెస్ నాయకులు నాగరాజు, సమద్ షాహిన్, శ్యామ్ కిరణ్, అమానుల్లా, జమీల్, పెనుగొండ పాలసముద్రం నరసింహులు, రవుఫ్, తిరుపాల్, భాష, సీపీఐ హిందూపురం కార్యదర్శి కనిశెట్టిపల్లి వినోద్ కుమార్, సీపీఐ సహాయ కార్యదర్శి మారుతి రెడ్డి, సీపీఐ కార్యవర్గ సభ్యులు నరసింహమూర్తి, సమీవుల్లా, చాంద్ బాషా, కమల్ భాష, ఎస్ఎస్యూఐ హిందూపురం నాయకుడు భరత్, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఎంపీలపై పోలీసుల తీరు సరికాదు



**- సీపీఎం ప్రధాన కార్యదర్శి ఎంఏ బేబీ**

క్రాంతి సమాచార్ తెలుగు దిన పత్రిక : అక్టోబర్ 9 న్యూఢిల్లీ, ప్రతిపక్ష ఎంపీలపై బీజేపీ ప్రభుత్వం సాగిస్తున్న అణిచివేత చర్యలు సరికాదని సీపీఎం ప్రధాన కార్యదర్శి ఎంఏ బేబీ అన్నారు. పోలీసుల చర్యను ఆయన ఖండించారు. ఈ మేరకు బుధవారం ఆయన సోషల్ మీడియాలో పోస్టు పెట్టారు.ప్రజా పోరాటాలకు చారిత్రక కేంద్రమైన జంతర్ మంతర్ వద్ద ప్రతిపక్ష ఎంపీలకు గళం విప్పే హక్కును నిరాకరించడం, మోడీ ప్రభుత్వపు బరితెగించిన నిరంకుశత్వాన్ని, ప్రజాస్వామ్య హక్కుల పట్ల ప్రభుత్వానికి ఉన్న ధిక్కారాన్ని బయటపెట్టిందని ఎంఏ బేబీ విమర్శించారు.దేశరాజధానిలో భయోత్పాతాన్ని సృష్టించి అసమ్మతిని అణచివేసే ప్రయత్నం సఫలం కాదని స్పష్టం చేశారు. శాంతియుత నిరసనలను అణచివేసి, జ్ఞానేష్ కుమార్‌ను రక్షించడానికి పోలీసులను, కేంద్ర బలగాలను ప్రభుత్వం ఉపయోగించినా, అతనికి శాశ్వతంగా రక్షణ కల్పించలేరన్నారు. ఈ అణచివేత కొనసాగితే, ప్రజలు జ్ఞానేష్ కుమార్‌తో పాటు మోడీ, అమిత్ షాల చరిత్ర కూడా చెత్తబుట్టలో పడేస్తారన్నారు. ప్రజాస్వామ్య శక్తులన్నీ ఏకమై పోరాటాన్ని తీవ్రతరం చేయాలని ఎంఏ బేబీ పిలుపునిచ్చారు.



### స్థానిక సంస్థల నోటిఫికేషన్ పై సీఎం కీలక ప్రకటన

**12వ తేదీన నోటిఫికేషన్ వచ్చే అవకాశం**

క్రాంతి సమాచార్ తెలుగు దిన పత్రిక అమరావతి, అక్టోబర్ 08: ఏపీ స్థానిక సంస్థల ఎన్నికలపై సీఎం చంద్రబాబు కీలక ప్రకటన చేశారు. నిన్న జరిగిన క్యాబినెట్ భేటీలో ఈ అంశంపై చర్చ జరిగింది.బీసీ రిజర్వేషన్లపై సుప్రీం కోర్టు తీర్పు వచ్చిన వెంటనే నోటిఫికేషన్ ఇచ్చేందుకు ఏర్పాట్లు పూర్తయినట్లు సీఎం వెల్లడించారు. రేపు లేదా 12వ తేదీన నోటిఫికేషన్ వచ్చే అవకాశం ఉందని, అర్బన్ లోకల్ బాడీలకు ఒకే విడతలో ఎన్నికలు నిర్వహించే ఆలోచనలో ఉన్నట్లు తెలిపారు.

### దొంగిలించిన బంగారు ఉంగరం రికవరీ - బాధితుడికి అప్పగించిన పోలీసులు



క్రాంతి సమాచార్ తెలుగు దిన పత్రిక శ్రీ సత్యసాయి జిల్లా, చెన్నేకొత్తపల్లి: దొంగిలించిన సొత్తును పోలీసులు రికవరీ చేసి బాధితుడికి అప్పగించారు. రామకృష్ణరాజా అనే వ్యక్తికి చెందిన 3.5 గ్రాముల బంగారు ఉంగరాన్ని చెన్నేకొత్తపల్లి సబ్ ఇన్‌స్పెక్టర్ సత్యనారాయణ రికవరీ చేసి ఇచ్చారు.గుర్తు తెలియని వ్యక్తి వచ్చి మాటల్లో మభ్యపెట్టి, మా అమ్మకు ఇలాంటి ఉంగరం చేయించాలని, ఒకసారి మీరు ధరించిన ఉంగరాన్ని చూసి ఇస్తానని చెప్పి బంగారు రింగ్ తీసుకుని పారిపోయాడని గతంలో రామకృష్ణరాజా పోలీసులకు ఫిర్యాదు చేశారు.బంగారు రింగ్ దొంగిలించిన వ్యక్తిని శ్రీ సత్యసాయి జిల్లా, కదిరి టౌన్ పోలీసులు అరెస్ట్ చేయగా, చెన్నేకొత్తపల్లి పరిధిలో జరిగిన సంఘటన గురించి చెన్నేకొత్తపల్లి పోలీసులు కదిరి పోలీసులకు తెలియపరిచారు. చెన్నేకొత్తపల్లి పోలీసులు వెళ్లి విచారించి అతని వద్ద నుంచి బంగారు ఉంగరాన్ని రికవరీ చేసి బాధితుడు రామకృష్ణరాజుకు సబ్ ఇన్‌స్పెక్టర్ సత్యనారాయణ అప్పగించారు.ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ, హెడ్ కానిస్టేబుల్ మోహన్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## సోషల్ మీడియాలో మహిళా గౌరవాన్ని కించపరిచేలా అనుచిత వ్యాఖ్యలు..

### బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలి





**మాజీ మంత్రి, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ శ్రీ సత్యసాయి జిల్లా అధ్యక్షురాలు, పెనుకొండ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి శ్రీమతి ఉషశ్రీ చరణ్**

● క్రాంతి సమాచార్ తెలుగు దిన పత్రిక : అక్టోబర్ 9 మాజీ మంత్రి, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ శ్రీ సత్యసాయి జిల్లా అధ్యక్షురాలు, పెనుకొండ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి శ్రీమతి ఉషశ్రీ చరణ్‌పై సోషల్ మీడియా వేదికగా అనుచిత, అభ్యంతరకర వ్యాఖ్యలు చేసిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరుతూ ఆమె డీఎస్పీని కలిసి ఫిర్యాదు చేశారు.సోమందేపల్లి మండలం సుద్ధకుంటపల్లి గ్రామానికి చెందిన మారుతి ప్రసాద్, రొద్దం మండలం పెద్దపల్లి గ్రామానికి చెందిన రామ్మోహన్.. టీడీపీ మంత్రి సవిత ముఖ్య అనుచరులని పేర్కొంటూ, తనపై సోషల్ మీడియాలో చేసిన అనుచిత వ్యాఖ్యలపై కేసులు నమోదు చేసి చట్టప్రకారం చర్యలు తీసుకోవాలని ఉషశ్రీ చరణ్ కోరారు.రాజకీయ విభేదాలు ఉన్నా మహిళల గౌరవాన్ని కించపరిచేలా, వ్యక్తిగత ప్రతిష్ఠకు భంగం కలిగించేలా వ్యాఖ్యలు చేయడం సరికాదని ఆమె స్పష్టం చేశారు. సోషల్ మీడియాను అడ్డుపెట్టుకుని అసభ్యకర వ్యాఖ్యలు, వ్యక్తిగత ఆరోపణలు చేయడం ద్వారా ఒక మహిళ గౌరవానికి భంగం కలిగించే ప్రయత్నాలను ఉపేక్షించబోమని పేర్కొన్నారు.ఈ వ్యవహారంపై పోలీసులకు ఫిర్యాదు చేయడంతో పాటు, మారుతి ప్రసాద్ మరియు రామ్మోహన్‌లపై ఉషశ్రీ చరణ్ కోర్టును ఆశ్రయించి పరువు నష్టం దావా కూడా దాఖలు చేశారు. ఒకవైపు పోలీసుల ద్వారా చట్టపరమైన చర్యలు కోరుతూ, మరోవైపు న్యాయస్థానాన్ని ఆశ్రయించి తన గౌరవ ప్రతిష్ఠలకు భంగం కలిగించే వ్యాఖ్యలపై న్యాయపోరాటం కొనసాగిస్తున్నారు.మహిళలపై సోషల్ మీడియా వేదికగా అనుచిత వ్యాఖ్యలు చేసే వారిని ఉపేక్షించకుండా, ఫిర్యాదులో పేర్కొన్న అంశాలను పరిశీలించి బాధ్యులపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలని డీఎస్పీని కోరారు. సోషల్ మీడియా స్వేచ్ఛ పేరుతో ఇతరుల గౌరవ ప్రతిష్ఠలకు భంగం కలిగించేలా వ్యవహరించడం సరికాదని, ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా వ్యవహరించాలని ఆమె సూచించారు.



## అన్నపూర్ణ నిలయం శ్రీవారి క్షేత్రం

### - ఆకలికి చోటే లేని పవిత్ర స్థలం తిరుమల

**తిరుమలలో మాతృశ్రీ తరిగొండ వెంగమాంబ అన్నప్రసాద కేంద్రం**

క్రాంతి సమాచార్ తెలుగు దిన పత్రిక : అక్టోబర్ 9 తిరుమల, వేంకటాద్రి సమం స్థానం బ్రహ్మాండే నాస్తి కించన" అన్న స్తోత్రానికి ప్రత్యక్ష నిదర్శనంగా తిరుమల పుణ్యక్షేత్రం భక్తుల ఆకలి తీర్చే అన్నపూర్ణ నిలయంగా భాసిల్లుతోంది. రోజుకు దాదాపు 3 లక్షల మంది భక్తులకు టీటీడీ ఉచితంగా అన్నప్రసాదం అందిస్తోంది.1985 ఏప్రిల్ 6న మాజీ ముఖ్యమంత్రి ఎన్టీఆర్ సంకల్పంతో ప్రారంభమైన శ్రీ వేంకటేశ్వర నిత్యాన్నదాన పథకం, 1994లో ట్రస్టుగా మారి నేడు శ్రీ వేంకటేశ్వర అన్నప్రసాదం ట్రస్ట్ ఆధ్వర్యంలో విస్తృతంగా కొనసాగుతోంది. ప్రస్తుతం ఈ ట్రస్టుకు రూ.2900 కోట్లకు పైగా విరాళాలు ఫిక్స్‌డ్ డిపాజిట్ల రూపంలో ఉన్నాయి.తిరుమలలో మాతృశ్రీ తరిగొండ వెంగమాంబ అన్నప్రసాద కేంద్రం, శ్రీ అక్షయ వంటశాల, వకుళమాత వంటశాలలు 24 గంటలూ పనిచేస్తున్నాయి. సాధారణ రోజుల్లో 1.80 లక్షల నుంచి 1.90 లక్షల మందికి, రద్దీ రోజులు, వారాంతాల్లో 3 లక్షల మందికి పైగా భక్తులకు అన్నప్రసాదం అందుతోంది. ఉదయం ఉప్మా, పొంగలి, చట్నీ, సాంబార్, మధ్యాహ్నం, రాత్రి అన్నం, కూర, వడ, సాంబార్, రసం, మజ్జిగ, స్వీట్ పొంగల్ వడ్డిస్తున్నారు. వైకుంఠం క్యూ కాంప్లెక్స్, నారాయణగిరి షెడ్లు, క్యూ లైన్లు, వసతి సముదాయాల్లోనూ అన్నప్రసాదం అందిస్తున్నారు.లక్షలాది మంది భక్తులకు నాణ్యమైన ఆహారం అందించేందుకు రోజుకు 15,788 కిలోల బియ్యం, 3,110 కిలోల సన్‌ఫ్లవర్ ఆయిల్, 2,861 కిలోల కందిపప్పు, 2,832 కిలోల సుజీ రవ్వ, 2,825 కిలోల గోధుమ రవ్వతో పాటు కొబ్బరికాయలు, బెల్లం, మినపప్పు తదితర ముడి పదార్థాలను వినియోగిస్తున్నారు.2026 జనవరి నుంచి సెప్టెంబర్ వరకు 9 కోట్లకు పైగా సర్వింగ్స్ భక్తులకు అందించారు. భక్తుల సేవలను మరింత విస్తరించేందుకు టీటీడీ ఆధునికీకరణ చేపట్టింది. 2024లో వకుళమాత సెంట్రలైజ్డ్ కిచెన్ ద్వారా 28 ప్రాంతాలకు సేవలు విస్తరించారు. PAC-5 వెంకటాద్రి నిలయంలో ఒకేసారి 1,500 మంది భోజనం చేసే సదుపాయం ఉంది. రోజుకు 2 లక్షల మందికి ఆహారం తయారు చేసే శాటిలైట్ ఆటోమేటెడ్ కిచెన్ ఏర్పాటుకు చర్యలు కొనసాగుతున్నాయి. విరాళాల కోసం QR కోడ్ కియోస్కులు కూడా ఏర్పాటు చేస్తున్నారు.లక్షలాది మంది భక్తులకు అంతరాయం లేకుండా అన్నప్రసాదం అందించేందుకు సుమారు వెయ్యి మందికి పైగా అన్నప్రసాద విభాగ సిబ్బంది, మరో వెయ్యి మందికి పైగా శ్రీవారి సేవకులు నిరంతరం కృషి చేస్తున్నారు.

## రోడ్డు మరమ్మతులు చేయించండి

**- సీపీఐ(ఎంఎల్) నాయకుల వినతి**



క్రాంతి సమాచార్ తెలుగు దిన పత్రిక అక్టోబర్ 9 ధర్మవరం: పట్టణంలోని కదిరి గేట్ రైల్వే వంతెన నిర్మాణం కారణంగా వాహనాల రాకపోకలను శివానగర్ మీదుగా సంగమేశ్వరం రోడ్డులో మళ్లించడం వల్ల ఆ ప్రాంత ప్రజలు, పాఠశాల విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, గుంతలను పూడ్చి రోడ్డును చక్కదిద్దాలని భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్ట్-లెనినిస్ట్) నాయకులు పోలా లక్ష్మీనారాయణ, లక్ష్మయ్య, శివప్రసాద్, దేవేంద్ర, విశ్వనాథులు ఆర్డీఓ కార్యాలయంలో ఏవో ఖతీజున్నీసాకు వినతిపత్రం అందజేశారు.తాగునీటి పైపులైన్ పనుల వల్ల తారు రోడ్డు పూర్తిగా దెబ్బతినిందని, రోడ్డు చదునుగా లేక హెచ్చుతగ్గులుగా ఉండటంతో ద్విచక్ర వాహనదారులు ఇబ్బంది పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రస్తుతం ఇదే దారిలో బస్సులు, లారీలు, భారీ వాహనాలు రాకపోకలు సాగిస్తుండగా, ఇక్కడ రెండు ప్రైవేట్ స్కూళ్లు, ఒక ప్రభుత్వ పాఠశాల ఉండటంతో విద్యార్థులు రోడ్డు దాటే క్రమంలో ప్రమాదాలకు గురయ్యే పరిస్థితి ఉందని గుర్తు చేశారు.కావున రహదారిని చదును చేయాలని, పగటిపూట లారీలు, భారీ వాహనాల రాకపోకలకు అనుమతి లేకుండా చేసి రాత్రిపూట మాత్రమే తిరిగేలా చర్యలు తీసుకోవాలని కోరారు.




## ఓపెన్ స్కూల్ ప్రవేశాలకు సంప్రదించండి

**- కోఆర్డినేటర్ నరేంద్రబాబు**

క్రాంతి సమాచార్ తెలుగు దిన పత్రిక ,ధర్మవరం: అక్టోబర్ 9 ఓపెన్ స్కూల్ ప్రవేశాలకు సంప్రదించాలని కోఆర్డినేటర్ నరేంద్రబాబు తెలిపారు. పట్టణంలోని సాయినగర్ లో గల సూర్య హైస్కూల్ ను ఓపెన్ స్కూల్ జిల్లా కోఆర్డినేటర్, జిల్లా ఎస్ఎస్సీ పరీక్షల డైరెక్టర్ లాజర్ సందర్శించారు. ఈ సందర్భంగా ఓపెన్ స్కూల్ కరపత్రాలను విడుదల చేశారు.ఫెయిల్ అయిన విద్యార్థులు, బడి మానేసిన డ్రాప్ అవుట్స్, అంగన్వాడీ, ఆశా కార్యకర్తలు అందరూ ఓపెన్ స్కూల్ లో ప్రవేశం పొందితే మంచి అవకాశం ఉంటుందని తెలిపారు. అనంతరం నరేంద్రబాబు, ఉపాధ్యాయులు లాజర్ ను ఘనంగా సన్మానించారు. మరిన్ని వివరాలకు సెల్ నంబర్ 9154763160 ను సంప్రదించాలని కోరారు.

## కుమ్మరి సంఘం జిల్లా నాయకుడు మదనపు పోలప్పకు ఘన నివాళులు - వృద్ధులకు అన్నదానం

క్రాంతి సమాచార్ తెలుగు దిన పత్రిక , అక్టోబర్ 9 ధర్మవరం: జిల్లా కుమ్మరి సంఘం నాయకులు మదనపు పోలప్పకు కుమ్మరి సంఘం ఆధ్వర్యంలో గురువారం ఘనంగా నివాళులు అర్పించారు.ఆయన జ్ఞాపకార్థం ధర్మవరం మండలం గొట్లూరులోని విశ్వశాంతి అనాథాశ్రమంలో వృద్ధులకు అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో ఎం. రామాంజనేయులు, శ్రీమతి ఎం. లక్ష్మీ నరసమ్మ, ఎం. పవన్ కుమార్, శ్రీమతి సునీత, శ్రీమతి మౌనిక, నాగార్జున తదితరులు పాల్గొన్నారు. కుమ్మరి సంఘానికి పోలప్ప చేసిన సేవలు మరువలేనివని కొనియాడారు.

# శ్రీ సత్యసాయి జిల్లాలో ఎస్సీ, ఎస్టీల ప్రత్యేక గ్రీవెన్స్ ఏర్పాటు

**శ్రీ సత్యసాయి జిల్లా**

క్రాంతి సమాచార్ తెలుగు దిన పత్రిక అక్టోబర్ 9 పుట్టపర్తి: శ్రీ సత్యసాయి జిల్లాలో ఎస్సీ, ఎస్టీ వర్గాల సమస్యలను ప్రత్యేకంగా పరిష్కరించేందుకు ప్రత్యేక ఎస్సీ, ఎస్టీ గ్రీవెన్స్ కార్యక్రమాన్ని ఏర్పాటు చేయాలని శ్రీ సత్యసాయి జిల్లా మాల మహానాడు గౌరవ అధ్యక్షులు చెరుకూరి గంగులయ్య, అధ్యక్షులు ఎం.ఎన్. మూర్తి జిల్లా అధికారులను విజ్ఞప్తి చేశారు.పుట్టపర్తి, అక్టోబర్ 08: శ్రీ సత్యసాయి జిల్లాలో ఎస్సీ, ఎస్టీ వర్గాల సమస్యలను ప్రత్యేకంగా పరిష్కరించేందుకు ప్రత్యేక ఎస్సీ, ఎస్టీ గ్రీవెన్స్ కార్యక్రమాన్ని ఏర్పాటు చేయాలని శ్రీ సత్యసాయి జిల్లా మాల మహానాడు గౌరవ అధ్యక్షులు చెరుకూరి గంగులయ్య, అధ్యక్షులు ఎం.ఎన్. మూర్తి జిల్లా అధికారులను విజ్ఞప్తి చేశారు.మాల మహానాడు నాయకుల విజ్ఞప్తికి స్పందించిన జిల్లా కలెక్టర్ శ్యామ్ ప్రసాద్, జాయింట్ కలెక్టర్ భరద్వాజ్ మౌర్య జిల్లా స్థాయిలో ఎస్సీ, ఎస్టీల ప్రత్యేక గ్రీవెన్స్ కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం పట్ల మాల మహానాడు నాయకులు హర్షం వ్యక్తం చేశారు.



ఈ ప్రత్యేక గ్రీవెన్స్ ద్వారా జిల్లాలోని ఎస్సీ, ఎస్టీ ప్రజలు ఎదుర్కొంటున్న భూ సమస్యలు, సంక్షేమ పథకాలు, విద్య, ఉపాధి, గృహాలు, పింఛన్లు, ధ్రువపత్రాలు, సామాజిక వివక్ష తదితర సమస్యలను అధికారుల దృష్టికి నేరుగా తీసుకెళ్లి పరిష్కారం పొందేందుకు అవకాశం కలుగుతుందని నాయకులు పేర్కొన్నారు.





**- ఎంఈఓలు రాజేశ్వరి దేవి, గోపాల్ నాయక్**

## దసరా సెలవులు అక్టోబర్ 12 నుండి 21 వరకే

క్రాంతి సమాచార్ తెలుగు దిన పత్రిక , ధర్మవరం: అక్టోబర్ 9 పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లోని అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలకు అక్టోబర్ 12 నుండి 21వ తేదీ వరకు మాత్రమే దసరా సెలవులు ఉంటాయని ఎంఈఓలు రాజేశ్వరి దేవి, గోపాల్ నాయక్ తెలిపారు.ఈ దసరా సెలవుల్లో ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలు ఎటువంటి పరిస్థితుల్లోనూ విద్యార్థులకు అదనపు తరగతులు నిర్వహించరాదని, అలా నిర్వహిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఫిర్యాదులు రాకుండా పాఠశాల యాజమాన్యాలు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.విద్యార్థులు ఈ దసరా సెలవుల్లో తల్లిదండ్రుల వద్దనే ఉండాలని, వారి సంరక్షణే ముఖ్యమైన భద్రత అని తెలిపారు. విద్యార్థులను బయటకు పంపేటప్పుడు తల్లిదండ్రులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని, చెరువులు, కాలువల వద్దకు పంపరాదని సూచించారు. ఈ విషయాన్ని ప్రైవేట్ పాఠశాల యాజమాన్యాలు, ప్రభుత్వ పాఠశాలల హెడ్మాస్టర్లు విద్యార్థులకు తెలియపరచాలని కోరారు.




దుర్గమ్మ గుడిలో దుర్గమ్మ తల్లి

## దుర్గమ్మ గుడిలో దసరా శరన్నవరాత్రి మహోత్సవాలు

**- ఆలయ ఈవో వెంకటేశులు**

క్రాంతి సమాచార్ తెలుగు దిన పత్రిక ,అక్టోబర్ 9 ధర్మవరం: పట్టణంలోని దుర్గమ్మ తల్లి ఆలయంలో అక్టోబర్ 11 నుండి 20వ తేదీ వరకు దసరా శరన్నవరాత్రుల మహోత్సవ వేడుకలను నిర్వహిస్తున్నట్లు ఆలయ ఈవో బీఆర్ వెంకటేశులు, అర్చకులు రామాంజనేయులు తెలిపారు.ఈ పది రోజుల ప్రసాద వినియోగానికి విరాళాలు ఇచ్చిన దాతలకు, శాశ్వత అన్నప్రసాద దాతలు కీర్తిశేషులు దాసరి కేశమ్మ, దాసరి పెద్ద వెంకటేశులు జ్ఞాపకార్థం దుర్గాష్టమి పర్వదినాన అన్నప్రసాదం ఏర్పాటు చేస్తున్న కుమారుడు దాసరి రమాదేవి, దాసరి వెంకటేశులు (చిట్టి) కుటుంబ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు.అమ్మవారి అలంకరణ వివరాలు: అక్టోబర్ 11న దుర్గాదేవి, 12న పార్వతీదేవి, 13న దుర్గాదేవి, 14న మధుర మీనాక్షి దేవి, 15న రాజరాజేశ్వరి దేవి, 16న మహాలక్ష్మి దేవి, 17న సరస్వతీ దేవి, 18న దుర్గాదేవి, 19న చండీ హోమం, కుంకుమార్చన, మహిషాసురమర్దిని, 20న విజయ దుర్గాదేవి అలంకరణలో భక్తులకు దర్శనమిస్తారని తెలిపారు. 18వ తేదీన ప్రత్యేక అలంకరణతో గ్రామోత్సవం నిర్వహిస్తామన్నారు. ఈ గ్రామోత్సవానికి ఉభయదాతలు, సేవాదాతలుగా బెస్త వెంకటమ్మ, కీర్తిశేషులు బెస్త వీరనారప్ప (టైలర్) - శ్రీ లక్ష్మీ దత్తాత్రేయ సారీస్, తోగటవీధి ధర్మవరం వారు వ్యవహరిస్తున్నారని తెలిపారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని వేడుకలను విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు.